
క్లుప్తంగా

సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు


ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గుడివీధిలో ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయం వద్ద సుబ్రహ్మణ్య స్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట కిరణ్‌శర్మ స్వామివారికి అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. నక్కవీధిలోని ఉమాజఠలేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి అర్చకులు మహేష్ ఆధ్వర్యంలో అభిషేకాలు జరిగాయి.

ఎమ్మెల్యే పరామర్శ


మహిళా కన్వీనర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

జి.సిగడాం: వైఎస్సార్ సీపీ మండల మహిళా కన్వీనర్, ఎస్‌పీఆర్‌పురం సర్పంచ్ కంది రమాదేవిని మంగళవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో రమాదేవి గాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మీసాల నీలకంఠంనాయుడు, కార్యకర్తలు ఉన్నారు.

పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక


పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సభ్యులు

గార: శ్రీకాకుళం రూరల్, గార మండల పంచాయతీ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా కౌన్సిలర్–2కి ఎన్నిక జరిగింది. గార ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ ఎన్నికల్లో రూరల్, గార, జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు. అధ్యక్షునిగా యు.సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా ఎ.వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఈ.రఘు, సంయుక్త కార్యదర్శిగా వై.గణపతి, కోశాధికారిగా జి.సాయికృష్ణరాజు, జిల్లా కౌన్సిలర్–1గా సీహెచ్ శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్–2గా జి.శేఖర్ ఎన్నికయ్యారు.

కేబుల్ పనులతో రోడ్డు అస్తవ్యస్తం


రోడ్డుపై వదిలేసిన మట్టి

రణస్థలం: మండలంలో రణస్థలం నుంచి రావాడ, కృష్ణాపురం, యర్రవరం మీదుగా బుడుమూరు వరకు వేస్తున్న రిలయన్స్ జియో (5జీ) కేబుల్ పనులు అస్తవ్యస్తంగా నిర్వహిస్తుండటంతో రోడ్డు పాడైపోతోందని రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం అన్నారు. కేబుల్ పనుల్లో భాగంగా రహదారి పక్కన ఐదు అడుగుల లోతున తీసిన మట్టిని రోడ్డుపైనే పడివేస్తున్నారని చెప్పారు. దీంతో తారురోడ్డు పాడైపోతోందని చెప్పారు. రహదారిపై రాకపోకలు సాగిస్తున్న 40 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే నిర్వాహకులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సక్రమంగా పనిచేయాలని చెప్పారు.

శక్తిపథ ఆంజనేయునికి పూజలు


పూజలందుకుంటున్న ఆంజనేయస్వామి

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని గుజరాతిపేటలో జగన్నాథస్వామి ఆలయంలో ఉన్న శక్తిపథ ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట సోదరుల ఆధ్వర్యంలో స్వామివారికి అష్టోత్తర శతనామాలతో పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

టీడీపీని నమ్మితే భవిష్యత్ అంధకారమే

- సామాన్యులకు చేరువగా 'జగనన్న సురక్ష'
- ధ్రువపత్రాల పంపిణీలో మంత్రి ధర్మాన ప్రసాదరావు


శ్రీకాకుళం రూరల్: ధ్రువపత్రాలు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్రప్రభుత్వం 11 రకాల సేవలను ప్రజలకు చేరువ చేసిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలోని సింగుపురంలో కల్యాణ మండపంలో పార్టీ నాయకులు, ఎంపీటీసీ బగ్గు అప్పారావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలనలో గొప్ప మార్పునకు సంకేతం జగనన్న సురక్ష కార్యక్రమమని, ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని వివరించారు. నాలుగేళ్లగా నిష్పక్ష పాత ధోరణిలో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఏ హామీలు ఇచ్చామో వాటన్నింటినీ నెరవేర్చామన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కోసం ఏటా రూ.13,500 అందిస్తున్నామన్నారు. చంద్రబాబు 2014లో మహిళా సంఘాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని దుయ్యబట్టారు. మళ్లీ బంగారం పేరిట మహిళలను మోసగించే కొత్త ఎత్తుగడలకు శ్రీకారం చుట్టారన్నారు. నిత్యావసర సరుకుల ధరల విషయంలో విపక్షాల మాటలు అర్థరహితమన్నారు. ఒక్క ఏపీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నిత్యావసరాల ధరలు పెరిగాయని గుర్తు చేశారు. టీడీపీని నమ్మితే భవిష్యత్ అంధకారంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఎంపీపీ అంబటి నిర్మల, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పార్టీ నాయకులు గుండ మోహన్, గుండ ఆదిత్యానాయుడు, తహశీల్దార్ ఎన్.వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయటం లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల మండలం బొంతల కోడూరు, కేశవరావుపేట, జరజాం గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన 97 శాతం మందికి పథకాలు అందుతున్నాయని, మిగతా మూడు శాతం మందికి సైతం సాంకేతిక సమస్యలు అధిగమించి ప్రభుత్వ పథకాలు అందజేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఆర్.శ్రీనివాసరావు, తహశీల్దార్ టి.సత్యనారాయణ, ఎంపీడీవో రమాదేవి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మాడుగుల మురళీధర్‌బాబా, సర్పంచ్‌లు పైడి భాస్కరరావు, పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీలు మాడుగుల జగదీశ్వరరావు, శీరపు శ్రీరామ్మూర్తి, జేసీఎస్ అధ్యక్షుడు మూగి శ్రీరాములు, నాయకులు కొత్తకోట సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.


ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి

రణస్థలం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని నారువ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ ఫీజు లేకుండా ఉచితంగానే ధ్రువపత్రాలు అందిస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు మహంతి పెదరామినాయుడు, మైలపల్లి కామరాజు, నారువ సర్పంచ్ కాటుకుని దేవి, మెంటాడ, నారువ గ్రామ నాయకులు ఆర్ఎస్ రెడ్డి, పాల రాము, రామసూరి, ఆళ్ల అసిరయ్య, ఆళ్ల కృష్ణ, రామారావు, బాకి అర్జున్ రెడ్డి, దోని అప్పన్న, ఎల్.శంకర్, ఐ.రమణ, కొయ్య సన్యాసి, బోయ గోవింద, బాకి వెంకటసూరి తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: జాడ గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి బి.వి.ప్రసాదరావు, ఎంపీడీఓ నిశ్చల ఆధ్వర్యంలో పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, ఏర్నేన ప్రకాశరావు, సర్పంచ్ గోక మహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పెద్ది శ్రీనివాసరావు, నాయకులు చిక్కాల ధర్మారావు, కోరాడ కేశవరావు, పెద్ది లక్ష్మణరావు, మాధవరావు, ఇజ్జి కోటేశ్వరావు, ఆదినారాయణ, అచ్చెరావు, శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి గౌరీశ్వరి, వీఆర్ఓ నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)/ శ్రీకాకుళం రూరల్: సంక్షేమ, అభివృద్ధి రెండు కళ్లుగా ఏపీలో పాలన జరుగుతోందని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని మంగువారితోట, రూరల్ మండలం చింతాడ గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


రణస్థలం: నారువ సచివాలయంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న సాయికుమార్


జి.సిగడాం: జాడలో ధ్రువపత్రాలను అందిస్తున్న అధికారులు, నాయకులు


ధ్రువపత్రాలు అందిస్తున్న యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

పౌష్టికాహార లోపం వల్లే రక్తహీనత

శ్రీకాకుళం అర్బన్: పౌష్టికాహార లోపం వల్లే రక్తహీనత ఏర్పడుతోందని స్త్రీ ప్రసూతి వైద్య నిపుణుడు డాక్టర్ మెట్ట సందీప్ అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం స్త్రీలు, పిల్లల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఐరన్ సప్లిమెంట్స్ అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ యార్లగడ్డ గీతా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ వైద్య విభాగం డైరెక్టర్ డాక్టర్ కెల్లి చినబాబు, సొసైటీ సెక్రటరీ డాక్టర్ శ్రీదేవి, రోటరీ ఉపాధ్యక్షుడు డాక్టర్ నక్క విజయకుమార్, రోటరీ క్లబ్ సెక్రటరీ బరాటం శ్రీనివాస్, షర్మిల, మోహన్‌రావు, మల్ల రమేష్, బ్రహ్మజీ, జై శ్రీరాం, భార్గవి, రాంబాబు, వసంత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


విద్యార్థినులకు ఐరన్ మాత్రలు అందజేస్తున్న దృశ్యం

ఓటర్ల జాబితాలో మార్పులకు అవకాశం

శ్రీకాకుళం రూరల్: 2024 జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండే వారికి ఓటర్లుగా నమోదుకు అవకాశం వచ్చిందని రెవెన్యూ డివిజనల్ అధికారి బొడ్డేపల్లి శాంతి అన్నారు. శ్రీకాకుళం తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 21లోగా బీఎల్ఓలు పోలింగ్ స్టేషన్ వారీగా ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పులకు అవకాశం వచ్చినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓట్లు ఉంటే ఇబ్బందులు ఉండవన్నారు. సమావేశంలో ఎలక్షన్ డీటీ హేమసుందర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్ ఈసారీ గెలవరు

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- లావేరులో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి


అధికారులు, ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఈసారి కూడా ఎమ్మెల్యేగా గెలవరని, ఆ విషయం అతనికి కూడా తెలుసని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన సందర్భంగా స్థానిక చంద్రశేఖర కల్యాణ మండపంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న వలంటీర్లను పవన్ కల్యాణ్ తప్పుగా మాట్లాడటం తగదన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 2022 మే 11న లావేరు మండలం కొత్తకోట పంచాయతీలో గడప గడప కార్యక్రమం ప్రారంభించి మంగళవారంతో విజయవంతంగా పూర్తి చ,ేయడం ఆనందంగా ఉందన్నారు. 58 రోజుల్లో 23 సచివాలయాల పరిధిలో 20,193 ఇళ్లకు వెళ్లి సమస్యలను తెలుసుకున్నట్లు వివరించారు. సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, రణస్థలం ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, తహసీల్దార్ ఎస్.దిలీప్ చక్రవర్తి, ఎస్ఐ ఎ.కోటేశ్వరరావు, మండల పంచాయతీ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఐసీడీఎస్ పీఓ ఝాన్సీరాం, ఏపీవో సత్యవతి, ఏపీఎం మాధవీలత, లావేరు పంచాయతీ సర్పంచ్ ఉర్లాపు లక్ష్మీ, ఎంపీటీసీలు ఇనపకుర్తి సతీష్, దోకల రాధ, సచివాలయాల కన్వీనర్లు మహదాసు చక్రధరరావు, పీఎంసీ చైర్మన్ లంకలపల్లి మల్లేశ్వరరావు, నాయకులు లంకలపల్లి ప్రసాద్, లంకలపల్లి గోపి, కొండక ప్రసాద్, పడాల పాపారావు, కొండక త్రినాథ్, నగరపు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులకు సన్మానం..

గడప గడపకు కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో మండల అధికారులు, ప్రజాప్రతినిధులను మంగళవారం లావేరు గ్రామంలో ఎమ్మెల్యే కిరణ్ సన్మానించారు. నాయకులు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.

జోరువానలోనూ గడపగడపకు..

వర్షం పడుతున్నా లెక్క చేయకుండా ఎమ్మెల్యే కిరణ్ మంగళవారం లావేరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. లావేరు మండలంలో చివరి కార్యక్రమం కావడంతో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఎల్.ఈశ్వరరావు, ఏవో డి.మహేష్‌నాయుడు, పీఆర్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ మండల ఏఈలు ఎల్.అప్పన్న, కె.అప్పలనాయుడు, బి.శివబాబు, పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, వీఆర్‌ఓ టి.లక్ష్మణరావు, ఉపాధి ఏపీఓ ఆర్.సత్యవతి, నాయకులు లంకలపల్లి చిన్నారావు, పడాల పాపారావు, నగరపు విశ్వనాథం, నక్కెన అశిరప్పుడు, లంకలపల్లి మల్లేషు, మహేష్, పైడి దాము, ఇనపకుర్తి చలపతి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


లావేరులో వానలోనే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ధ్రువపత్రాల పంపిణీ..

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. లావేరు–2 సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్ష కార్యకర్మంలో భాగంగా పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు.

గ్రామ స్వరాజ్యం కల సాకారం


జగన్నాథవలసలో సచివాలయ భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- పేదల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన
- గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కిరణ్

జి.సిగడాం: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, సచివాలయాల ఏర్పాటుతో లబ్ధిదారుల ఇంటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం జి.సిగడాం మండలం జగన్నాథవలసలో సుమారు రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు ముఖ్యమని, వీటన్నింటిపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి పాఠశాలను కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా తీర్చిదిద్దారని చెప్పారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా అద్భుత ఫలాలు కనిపిస్తుండటంతో ఇతర రాష్ట్రాల ప్రజలంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, సర్పంచ్‌లు బాణాన సూర్యనారాయణ, మావిడి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు పెద్ది శ్రీనివాసరావు, మీసాల దానకర్ణ, వాన వెంకటరమణ, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఈఓపీఆర్‌డీ ఎస్.శ్రీనివాసరావు, ఏపీఓ సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు ఏర్నేన ప్రకాశరావు, పల్లేటి సన్యాసిరావు, నాయకులు మచ్చ గోవిందరావు, పైర కృష్ణ, తిరుమరెడ్డి చిన్నారావు, సాకేటి మహేశ్వరరావు, మచ్చ అప్పారావు, అలజింగి కృష్ణ, అలజింగి శ్రీనివాసరావు, దేవిశెట్టి వెంకటేశ్వరావు, సచివాలయ కార్యదర్శులు గౌరీశ్వరి, పతివాడ భవాని, సుంకరి భారతి, వీఆర్ఓ రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సేవలే గుర్తింపునిస్తాయి


లావేరు: ఎంఈఓ–2 శ్రీనివాసరావును సన్మానిస్తున్న దృశ్యం


జి.సిగడాం: బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

లావేరు: ఉద్యోగులకు సేవలే గుర్తింపునిస్తాయని కేశవరాయునిపాలెం ఉన్నత పాఠశాల పీఎంసీ చైర్మన్ నాయని మోహనరెడ్డి అన్నారు. పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసి ఎంఈవో–2గా బదిలీపై వెళ్లిన ముల్లు శ్రీనివాసరావును మంగళవారం ఘనంగా సన్మానించారు. శ్రీనివాసరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అలుపున నారాయణరెడ్డి, యాగాటి ఆదినారాయణ, సీఆర్‌పీ పి.మహేశ్వరం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జి.సిగడాం: మండలంలోని కొత్తపెంట ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అన్నెపు ధర్మారావు, బొమ్మన కేశవరావు, బొల్లా శ్రీనివాస్, బోనెల గౌరీశ్వరరావు, బడ్డుకొండ రాజ్యలక్ష్మి, అన్నెపు కొండలరావులకు మంగళవారం సర్పంచ్ పున్నాన సోనియా, ఎంపీటీసీ సభ్యురాలు మక్క శ్రీలత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ అరసాడ రవి, ప్రధానోపాధ్యాయుడు మజ్జి మదన్‌మోహన్, నాయకులు పున్నాన అక్కలనాయుడు, మక్క శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఎంఈజీపీతో మహిళల ఆర్థికాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీ కొండలు

నరసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాలతో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళా శక్తి పెరుగుతోందని, తాజాగా పీఎంఈజీపీ (ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రొగ్రాం) మరింతగా దోహదపడుతోందని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ కె.కొండలు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం పీఎంఈజీపీ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కచ్చితంగా ఆదాయమార్గాలు చూపేందుకు ఈ పథకం ఉపకరిస్తుందన్నారు. రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చని, దీంట్లో 35 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. దీనిని మహిళా లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు. బ్యాంకు మేనేజర్లు గౌతమ్, అలెగ్జాండర్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న మహిళలు ఉంటే వారికి ఈ పథకంలో రుణాలు ఇస్తామని, కుటుంబ ఆర్థికస్థోమత మెరుగు పరుచుకోవడానికి ఉపకరిస్తుందన్నారు. నరసన్నపేట ఏసీ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన లబ్ధిదారులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలపై సబ్ కలెక్టర్ అసంతృప్తి

సారవకోట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక పీహెచ్‌సీని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలు, ఓపీ, ఆస్పత్రి ప్రసవాలపై ఆరా తీశారు. ఇక్కడ ఇద్దరు వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో ఉన్నా.. ఒక్క ప్రసవం కూడా జరగడం లేదని తెలియడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో తాను పీహెచ్‌సీ పరిశీలించి పలు సూచనలు చేసినా.. తీరు మారలేదన్నారు.


వైద్యులకు సూచనలిస్తున్న సబ్ కలెక్టర్

నరసన్నపేట సీఐగా ప్రసాదరావు

నరసన్నపేట: నరసన్నపేట సీఐగా బూర ప్రసాదరావు మంగళవారం నియమితులయ్యారు. ఒకటి, రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ సీఐగా పనిచేసిన సీఐ డి.రాముకు బదిలీ అయింది. ప్రస్తుతం ప్రసాదరావు శ్రీకాకుళం క్రైమ్ డీసీఆర్‌బీ సీఐగా పనిచేస్తున్నారు.